## చలో ప్రధానమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**హుస్నాబాద్ రూరల్, జనవరి 1, ప్రభాతవార్త:**

గిరిజన, బంజారాల సమస్యల పరిష్కారం కోసం గిరిజన విద్యార్థిసంఘం ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీలో నిర్వహించే చలో ప్రధానమంత్రి కార్యాలయం (న్యూఢిల్లీ) కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజక వర్గంనుండి గిరిజనులు అధికసంఖ్యలో హాజరై విజయవంతంచేయాలని ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగులోతు భాస్కర్‌నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో భాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సూర్‌వీర్ సేవాలాల్ మహారాజ్ జయంతి రోజును జాతీయ సెలవుదినంగా ప్రకటించడంతో పాటు జయంతి వేడుకలు జరుపుకునేందుకు ప్రతి సంవత్సరం వెయ్యి కోట్లు కేటాయించాలని, లక్కీషా బంజారాప్రతిమను పార్లమెంట్ సెంట్రల్‌లో ప్రతిష్ఠించాలని బంజారుల భాష గోర్‌బోలిని రాజ్యాంగంలో చేర్చాలని వివిధ విభాగాలలో ఉన్న బంజారా, గిరిజన బిడ్డలను ఎస్‌టిలో చేర్చాలని జాతీయస్థాయిలో బంజార ప్రత్యేక కమిషన్‌తో పాటు హాతీరాం బావోజీ మఠానికి సంబంధించిన ఆస్తులు కాపాడడంతో పాటు టిటిడి బోర్డులో వారికి అవకాశం కల్పించాలనే డిమాండ్లతో ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## వనదుర్గా భవానీమాతను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

**పాపన్నపేట, జనవరి 1, ప్రభాతవార్త:**

ఆంగ్ల నూతనసంవత్సరం 2025ను పురస్కరించుకుని ఏడుపాయల వనదుర్గాభవానీమాత ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఈఓ చంద్రశేఖర్ ఆలయసిబ్బందితో కలిసి తగుచర్యలు తీసుకున్నారు. ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తన సిబ్బందితో కలిసి బందోబస్తును నిర్వహించారు.

ఆంగ్ల నూతనసంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం ఏడుపాయల వనదుర్గాభవానీమాతను జిల్లా పాలనాధికారి రాహుల్‌రాజ్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జిల్లాకలెక్టర్ రాహుల్‌రాజ్‌ను ఆలయ అర్చకులు ఈఓ చంద్రశేఖర్‌తో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా ఆలయంలో అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా రాహుల్‌రాజ్ ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జిల్లాకలెక్టర్‌కు ఆశీర్వచనాలు చేయగా ఈఓ చంద్రశేఖర్ శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సిద్ధివినాయకుడిని దర్శించుకున్న హరీష్‌రావు



నాయకులతో కలిసి సిద్ధివినాయకుడిని దర్శించుకుంటున్న మాజీమంత్రి హరీష్‌రావు



మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావుకు స్వాగతం పలుకుతున్న బిఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు

**న్యాల్‌కల్, జనవరి 1, ప్రభాతవార్త:**

సంగారెడ్డిజిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్‌కల్ మండలపరిధిలోని రేజింతల్ గ్రామశివారులో స్వయంభువుగా కొలువున్న శ్రీసిద్ధివినాయక 225వ జయంతి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు ఆలయానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ జడ్పిచైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, పార్టీనాయకులతో కలిసి చేరుకోగా ఆలయ అర్చకులు మోహన్‌రావుజ్యోషి, ప్రకాశ్, వినోద్‌జ్యోషిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు వెంట మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్‌లు గుండప్ప, రామకృష్ణారెడ్డి, మాజీ ఆత్మకమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ జడ్పిటిసి సభ్యులు బోడ స్వప్నభాస్కర్, జహీరాబాద్, కోహీర్, ఝరాసంగం మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, మున్నూర్ రవీందర్, వెంకటేశం, నర్సింలు, పాక్స్‌చైర్మన్ మచ్చేందర్, మాజీ మున్సిపల్‌చైర్మన్ అల్లాడి నర్సింలు, హద్నూర్ సొసైటీ డైరెక్టర్ యంఆర్ ప్రవీణ్‌కుమార్, పాల్గొన్నారు.

**రామచంద్రాపురం, జనవరి 1, ప్రభాతవార్త:**

సంగారెడ్డిజిల్లా రేజింతల్ గ్రామశివారులో హైద్రాబాద్ నుంచి ఆలయానికి వెళుతున్న మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావును ఔటర్ రింగ్‌రోడ్డు చెక్‌పోస్టు వద్ద బిఆర్ఎస్ రాష్ట్రనాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీసర్పంచ్ సోమిరెడ్డి, జిన్నారం మాజీజడ్పీటిసి సభ్యులు బాల్‌రెడ్డి, బిఆర్ఎస్‌నాయకులు వెంకటేష్‌గౌడ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

## సిద్ధివినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే



సిద్ధివినాయకుడికి ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జనవరి 1, ప్రభాతవార్త:**

నూతనసంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆర్థిక అభ్యున్నతి సాధించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహీపాల్‌రెడ్డి అభిలషించారు. నూతనసంవత్సరం సందర్భంగా బుధవారం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామపరిధిలోని గణేష్ గడ్డ సిద్ధివినాయక దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, గ్రామ మాజీసర్పంచ్ సుధీర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథరెడ్డి, ఆలయ మాజీచైర్మన్ నరసింహారెడ్డి, వెంకన్న, ఆలయ ఈవో లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సత్యనారాయణ సేవలు అభినందనీయం

**-మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**



అల్పాహారం పంపిణీచేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్ టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:**

సమాజసేవలో ముందువరుసలో ఉంటూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమవిద్యను అందజేస్తూ మంచిగుర్తింపు పొందుతున్న ఉపాధ్యాయుడు సత్యనారాయణ సేవలు అభినందనీయమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రి ఆవరణలో లయన్స్‌క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడంతోపాటు ఉపాధ్యాయుడు సత్యనారాయణ జన్మదినవేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, నేతి శ్రీనివాస్, పరమేశ్వర్‌చారి, ఎన్‌సి.సంతోష్, అజయ్, అమర నాగేందర్, ఆదిమూలం నారాయణ, నర్సింలుగౌడ్, వల్లంకొండ శ్రీనివాస్, పి.నర్సింలు, రాము తదితరులు పాల్గొన్నారు.

## స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతాం

**-మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి**



జగదేవ్‌పూర్‌లో నర్సారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జనవరి 1, ప్రభాతవార్త:**

రానున్న స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని పార్టీసత్తా చాటుతామని జగదేవ్‌పూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గజ్వేల్ మాజీఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక వెంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి తదనంతరం గాంధీ చౌరస్తా వద్ద నర్సారెడ్డి పేరుపై కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేసే దిశగా కృషి చేస్తున్నారని, త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులకు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో సర్పంచ్ నుండి జెడ్‌పిటిసి స్థాయివరకు కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీఎమ్మెల్యే నర్సారెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి నియోజకవర్గానికి సేవలు అందించాలని అన్నారు.

ఈకార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మాజీఎంపిపి బాలేషంగౌడ్, జగదేవ్‌పూర్ తాజా మాజీ సర్పంచ్ కొత్త లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కొండపోచమ్మ చైర్మన్ బత్తుల మల్లేశం, కాంగ్రెస్ నాయకులు గాల్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, జి.శ్రీనివాస్, కొంపల్లి కరుణాకర్, జంగని ఐలయ్య, మాజీ ఎంపిటిసిలు మహేందర్‌రెడ్డి, మహేష్, నాయకులు నర్సింహ్మారెడ్డి, వెంకటస్వామి, ఈదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతపూర్‌లో నల్లపోచమ్మ జాతర

**నర్సాపూర్, జనవరి 1, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులోని హనుమంతపూర్ గ్రామములో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముత్యాలమ్మ నల్లపోచమ్మ గ్రామదేవతలకు జాతర నిర్వహించడం జరుగుతుంది ఈ గ్రామదేవతల జాతరకు నర్సాపూర్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దిగంబర్‌ముదిరాజ్ గ్రామదేవతలైన అమ్మవార్లని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వమించారు. ఈకార్యక్రమములో గ్రామ ముదిరాజ్‌సంఘం నాయకులు నల్ల కృష్ణాముదిరాజ్, సంజీవ ముదిరాజ్, గొట్టి మల్లేష్‌ముదిరాజ్, ముదిరాజ్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అందరూ బాగుండాలి: సిఎం రేవంత్‌రెడ్డి



సిఎంని కలిసి నూతనసంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన నీలం మధు

**పటాన్‌చెరు, జనవరి 1, ప్రభాతవార్త:**

నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులోనీ ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్. దీనికి స్పందనగా ముఖ్యమంత్రి చిరునవ్వుతో నీలం మధు ముదిరాజ్ కు అందరూ బాగుండాలని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. అదేవిదంగా ఓ పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్, మూసీ నది ప్రక్షాళన వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టి ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మనందరం ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమని నీలంమధు తెలిపారు.

## టిబి వ్యాధి నిర్మూలన లక్ష్యంగా బొంతపల్లి గ్రామపంచాయతీలో ఆరోగ్య పరీక్షలు

**-మండల వైద్యాధికారి మధుకర్**



బొంతపల్లిలో టిబి వ్యాధి నిర్మూలనకు ఎక్స్‌రే క్యాంప్ నిర్వహిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల, జనవరి 1, ప్రభాతవార్త:**

టిబి ముక్త్ గ్రామపంచాయతీ కార్యక్రమం నేషనల్ టిబి ఎలిమినేషన్, టిబి అలర్ట్ ఇండియా ఆధ్వర్యంలో క్షయవ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించడం జరుగుతుంది. క్షయవ్యాధిరహిత గ్రామం కార్యక్రమంలో భాగంగా సోమవారం బొంతపల్లి గ్రామ పంచాయతీలో ఎక్స్‌రే క్యాంప్ కార్యక్రమం నిర్వహించి, ఇందులో 122మందికి పరీక్షలు నిర్వహించగా వీరిలో 13మందికి క్షయవ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించడం జరిగిందని మండల వైద్యాధికారి మధుకర్ తెలిపారు. వ్యాధిలక్షణాలు ఉన్న వారికి తెమడ పరీక్షచేసి చికిత్స ప్రారంభించడం జరుగుతుందని, లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరూ వైద్యాధికారుల సూచనలమేరకు మందులువాడి ఆరోగ్యంపట్ల శ్రద్ధవహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలేటి శ్రీనివాసరెడ్డి. కార్యదర్శి నారాయణ, ఎంపిహెచ్‌ఈవో శ్రీనివాస్, దేవేందర్, కృష్ణ, టిబి డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ చందు, టిబి ఫీల్డ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి మణెమ్మ, లావణ్య, యాదమ్మ, ఆశావర్కర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకల్లో ఎమ్మెల్యే హరీష్‌రావు

**జహీరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:**

నూతన ఆంగ్లసంవత్సరం వేడుకలను పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. వేడుకలను మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన న్యూ ఇయర్ కేక్‌ను ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుతో కలిసి కట్‌చేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మార్కెట్‌కమిటీచైర్మన్‌లు గుండప్ప, రామకృష్ణ, మాజీ ఆత్మకమిటీచైర్మన్ విజయ్‌కుమార్, న్యాల్‌కల్ మండల మాజీజడ్పీటిసిసభ్యులు బోడస్వప్నభాస్కర్, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్‌మండలాల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, నర్సింలు, మాజీపట్టణ అధ్యక్షులు యాకూబ్, పాక్స్ చైర్మన్ మచ్చేందర్, మాజీ మున్సిపల్‌చైర్మన్ అల్లాడినర్సింలు, మాజీ వైస్‌చైర్మన్లు అశోక్‌శేరి, నాయకులునామారవికిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులుబండిమోహన్, మాజీకౌన్సిలర్‌అబ్దుల్ల, నాయకులు పాల్గొన్నారు.



న్యూ ఇయర్ కేక్‌ను కట్‌చేస్తున్న మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు

## ప్రజల సహకారంతో ఏదైనా సాధ్యమే

**ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు**

-గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దుకుందాం

-డ్రంక్‌అండ్‌డ్రైవ్ స్పెషల్‌నడ్రైవ్‌లో 89 కేసులు

-సిపి డాక్టర్ అనురాధ



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

**సిద్ధిపేట, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్ల పరిధిలో మంగళవారంరాత్రి 12గంటల నుంచి ఉదయం 4గంటల వరకు రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 89కేసులు నమోదు చేసినట్లు సిపి డాక్టర్ అనురాధ బుధవారం తెలిపారు. డిసెంబరు 31 నేపథ్యంలో జిల్లాలో ఎక్కడా కూడా ఎలాంటి చిన్న ప్రమాదం, సంఘటనలు జరగకుండా తగుజాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారని తెలిపారు. రోడ్డుప్రమాదాల నివారణ కోసం ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయిరహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి రోడ్డుప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలలో ఏసిపిలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీష్, సుమన్ కుమార్, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నట్లు సిపి వివరించారు.

## మత్తుపదార్థాల బారినపడకుండా పిల్లలను తల్లిదండ్రులు ఒక కంటితో కనిపెడుతూ ఉండాలి

**-టూ టౌన్ సిఐ ఉపేందర్**

**సిద్ధిపేట అర్బన్, జనవరి 1, ప్రభాతవార్త:**

గంజాయి ఇతర మత్తుపదార్థాల బారినపడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒకకంటితో కనిపెడుతూ ఉండాలని టూ టౌన్ సిఐ ఉపేందర్ అన్నారు. సిపి డాక్టర్ అనురాధ ఆదేశాలమేరకు బుధవారం టూ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని గుండ్లచెరువు, కెసిఆర్‌నగర్ కాలనీలలో అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తుపదార్థాలు, మత్తుపదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా, లేక అక్రమంగా రవాణాచేసినా పాన్ షాపులలో కానీ, ఇతర షాపులలో కానీ అమ్మినా చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గంజాయి, ఇతర మత్తుపదార్థాలు కలిగి ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్‌ఫ్రీ నంబరు1908కు సమాచారం అందించా లన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు రాజేశం, హెడ్ కానిస్టేబుల్ సంజీవరెడ్డి, డాగ్ స్క్వాడ్, టూ టౌన్ సిబ్బంది పాల్గొన్నారు.



నార్కోటిక్ డాగ్స్‌తో తనిఖీలు నిర్వహిస్తున్న టూ టౌన్ సిఐ

## నర్సాపూర్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో బాగంగా వాహనాలను తనిఖీచేస్తున్న ఎస్ఐ లింగం

**నర్సాపూర్, జనవరి 1. ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలో డిసెంబర్ 31 సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై బి.లింగం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై లింగం మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి ఆదేశాలమేరకు నర్సాపూర్‌లో అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం అర్థరాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశామన్నారు. ఈతనిఖీల్లో 7మంది డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యక్తులు పట్టుబడ్డారని తెలిపారు. ఈతనిఖీల్లో పట్టుబడ్డ వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు ఎవరైనా మద్యంసేవించి వాహనాలు నడిపించి ప్రమాదాలకు గురికావద్దని ఎస్సై బి.లింగం సూచించారు. అంతేగాక ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఆయన తెలిపారు.

## నేతన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ



నేతన్న విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్న పద్మశాలి కులస్థులు

**గజ్వేల్ టౌన్, జనవరి 1, ప్రభాతవార్త:**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పద్మశాలి చేనేత సహకారసంఘం ముందు బుధవారం నేతన్నవిగ్రహ ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సంఘం అధ్యక్షుడు దేవులపల్లి రాజారాం, తలకొక్కుల లక్ష్మణ్, దేవదాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్‌లు మాట్లాడుతూ నేతన్న విగ్రహాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్రనాయకుడు ఆడెపు స్వర్గం రాజేశం, మాజీ అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్, తలకొక్కుల దుర్గాప్రసాద్, యువజన విభాగం అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో మంత్రి పొన్నం సుడిగాలి పర్యటన

* విద్యార్థులతో ముచ్చట్లు ..స్కూల్‌లోని సమస్యలపై ఆరా
* జెబిఎస్ బస్‌స్టేషన్‌లోనూ తనిఖీ చేసిన మంత్రి
* అదనపు రేట్లు అమ్మితే చర్యలు తప్పవని వ్యాపారులకు హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన లక్ష్యంగా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం సికింద్రాబాద్ లాలాపేటలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం 40 శాతం మేరా డైట్ చార్జీలు పెంచిందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని, ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో అం దరూ బాగా చదువుకుని మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. పిల్లలకు జనవరి 26లోగా ఐరన్ ర్యాక్స్, బెడ్స్ అందిస్తామని తెలిపారు. తాగునీరు సరిపోవడంలేదని విద్యార్థులు వివరించగా వెంటనే బోర్ ఏర్పాటు చేపట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలను విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. వంట గది, డైనింగ్ హాల్, అలాగే లాగిన్ లో పరిశీలించి అక్కడి సమస్యలను సత్వర పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ తిరుపతి, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారులు నర్సింహులు, కృష్ణమాచారి, వార్డెన్ స్వర్ణలత సిబ్బంది పాల్గొన్నారు.

**జూబ్లీ బస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ..**

సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్ (జూబ్లీ బస్‌స్టాండ్)లో ప్రయాణికులతో ముచ్చటించారు మంత్రి పొన్నం ప్రభాకర్. బస్‌స్టేషన్లో టాయిలెట్స్ పరిశీలించారు. రోడ్డు భద్రతా మాసం లో భాగంగా డ్రైవర్‌లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్‌లో ఆర్టీసీ ఉద్యోగులతో మాట్లాడి నాణ్యమైన ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు.

అలాగే కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో, పార్శిల్‌లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సిబ్బందితో మాట్లాడి బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. బస్ స్టేషన్‌లో ఉన్న షాపులను పరిశీలించి నాణ్యమైన ఆహార వస్తు వులు ఉండాలని, కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒక వేళ అలాంటి పిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే డ్రింకింగ్ వాటర్ ప్లాట్ ఫాం లను పరిశీలించారు. ప్లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఇతర అధికారులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ

**చిక్కడపల్లి జనవరి 1 (ప్రభాతవార్త):** వాల్మీకి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా 60 మంది కవులచే కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ కార్యక్రమం బుధవారం రాత్రి నగరంలో నిర్వాహక సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ విడి.రాజ గోపాల్, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ వి. ఎస్.రావు, డి ఎల్ రాజు నిర్వహణలో జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ గ్రంథాలను ఆవిష్కరించి ప్రసంగించారు. సుప్రసిద్ధ కవి బిక్కి కృష్ణ, తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాకేశ్వరం శంకరం, ప్రముఖ సాహితివేత్త వాసిరెడ్డి మల్లీశ్వరి, సినీ గీత రచయిత సాధనాల వెంకటస్వామి నాయుడు తదితరులు పాల్గొంటారని తెలిపారు. కొప్పుల ప్రసాద్ రచించిన 'నా గుండె సవ్వడి', గద్వాల్ సోమన్న రచించిన 'చిరు దువ్వెలు', డాక్టర్ వి డి.రాజ గోపాల్ రచించిన 'ఓ మనిషి మారవా' పుస్తకాన్ని వాసిరెడ్డి మల్లీశ్వరి సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ అంబా రవీంద్ర బృందం చే గానామృతం అందరిని అలరించింది.



'ఓ మనిషి మారవా' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కొలకలూరి ఇనాక్

# తాగారు.. చిక్కారు...

* న్యూఇయర్ వేళ పట్టుబడిన మందుబాబులు
* హైదరాబాద్‌లో 1184 డ్రంకెన్‌డ్రైవ్ కేసులు
* రాచకొండ పరిధిలో 616 కేసులు నమోదు
* ప్రత్యేక బృందాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన పోలీసులు

**హైదరాబాద్, జనవరి 1,ప్రభాతవార్త:** న్యూఇయర్ అంటే చాలు.. మద్యం ప్రియులకు పండగే పండగ. కొత్త ఏడాదికి స్వాగతం పలికే జోష్‌లో మద్యం తాగి రోడ్డెక్కి పోలీసులకు పట్టుబడ్డారు. డిసెంబర్ 31 ఒక్కరాత్రిలో హైదరాబాద్ లో డ్రంకెన్ డ్రైవ్ కేసులు వెయ్యి మార్క్ దాటేశాయి. అర్థరాత్రి దాదాపు 11వందల 84 మంది పై కేసులు నమోదయ్యాయి. న్యూఇయర్ వేడుకల్లో మద్యం తాగి రోడ్లపైకి రావద్దని పోలీసులు ముందుగానే హెచ్చరించారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఎక్కడిక్కడ వాహనాలను తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు చూస్తే నార్త్‌జోన్-177, ఈస్ట్ జోన్ అత్యధికంగా 192, వెస్ట్ జోన్ 179 కేసులు, సౌత్ వెస్ట్ -102 కేసులు నమోదయ్యాయి. అలాగే డ్రంకెన్ డ్రైవ్ టెస్టుల్లో భాగంగా బ్రీత్ అనలైజర్ టెస్టులో రీడింగ్ రికార్డు స్థాయికి చేరుకున్నాయి. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తికి నిర్వహించిన టెస్ట్‌లో రీడింగ్ 550 పాయింట్స్ నమోదు కావడంతో పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. అలాగే రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు నమోదు కాగా భువనగిరి డివిజన్లో 84 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎల్బీనగర్‌లో 232 కేసులు నమోదు అవగా.. మహేశ్వరంలో 47 కేసులు నమోదయ్యాయి. ఇందులో యుక్త వయస్సు వారిపైనా వీరితోపాటు 60సంవ్సరాల వయస్సుగల వారు కూడా డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుపడటం పోలీసులను ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది.

డ్రంక్‌డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై గతంలోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ఉన్నట్లయితే లైసెన్స్ రద్దుచేయనున్నారు. మోతా దుకు మించి మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై చర్యలు తీసుకుంటామని. జరిమానా, శిక్షతోపాటు వారి పాయింట్లను పరిశీలించి భవి ష్యత్తులో లైసెన్స్ కోల్పోవడం, వారి పాస్‌పోర్టు తనిఖీ సమయాల్లో, ఉద్యోగ విచారణ సమయా ల్లో ఈపాయింట్లు నష్ట పరుస్తాయన్న విషయాన్ని పోలీసులు వివరించారు.

**సమన్వయంతో పనిచేసిన పోలీసులు...**

నూతన సంవత్సర వేడుకలను మంగళవారం రాత్రి 9 గంటల నుంచి బుధవారం తెల్లవారు జాము ఒంటిగంటవరకు నగరవాసులు ఘనంగా జరుపుకున్నారు. చిన్నచిన్న సంఘటనలు మినహా అవాంచనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించడంలో పోలీసులు సక్సెస్ అయ్యారు. దీంతో పోలీసులు కొత్త సంవత్సరం మొదటిరోజే సక్సెస్ సాధించారు. మూడు కమిషనరేట్ల పరిధిల్లోని పోలీసులు సమన్వయంతో పనిచేసి న్యూఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరిగేలా భద్రతను పర్యవేక్షించారు. కాలనీల్లో, అల్లర్లు, గొడవలు జరగకుండా పోలీసులు గస్తీ నిర్వహించారు.అలాగే మూడు కమిషనరేట్ల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరకుండా చర్యలు తీసుకున్నారు. సైబరాబాద్ పరిధిలో 120, రాచకొండ పరిధిలో 150,హైదరాబాద్ పరిధిలో 50ప్రత్యేక బృందాలు భద్రతాచర్యలు చేపట్టాయి. అలాగే హైదరాబాద్ పరిధిలో రాత్రి 11 గంటల నుంచి తెల్లవారు 3 గంటల వరకు అన్ని ఫ్లై ఓవర్‌లు రాకపోకలను నిలిపివేసారు. సైబరాబాద్ పరిధిలో రాత్రి 9 గంటల నుంచి బుధవారం తెల్లవారు జాము వరకు, రాచకొండ పరిధిలో రాత్రి 9గంటల నుంచి తెల్లవారుజాము 5గంటలవరకు అన్నిఫ్లై ఓవర్స్, ఓఆర్‌ఆర్‌పై వాహనాలను అనుమతించకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. యాక్సిడెంట్స్ స్పాట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో గమనించి అక్కడ సిబ్బందిని ఏర్పాటు చేశారు. వాహనాలు నిధానంగా వెళ్లేలా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. రేడియం స్టిక్కర్లు,లేజర్ స్పీడ్ గన్స్, ఏర్పాటు చేసారు. వేడుకలు జరుగు తున్న పబ్బులు, క్లబ్‌లు, రిసార్టులు, హోటళ్ల యజమానులకు ముందుగానే అన్నిరకాల జాగ్ర త్తలు తీసుకునే విధంగా పోలీస్ ఉన్నతాధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో వేడుకలు సజావుగా జరిగాయి.



# ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో మద్యం పార్టీ..!

◆ మద్యం బాటిల్స్‌తో నిండిన మైదానం
◆ వాకర్స్‌కు తప్పని అవస్తలు

**ఉప్పల్, జనవరి 1 ప్రభాతవార్త :** ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో మద్యం పార్టీకి అనుమతి ఇవ్వడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఒక ఈవెంట్ నిర్వహకులకు గతంలో ఎన్నడు లేని విధంగా మద్యం, ఆట పాటలకు అనుమతి ఇవ్వడం తీవ్ర విమర్శలకు దారితీసింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో గతంలో వివిధ ప్రభుత్వ,పాఠశాల కార్యక్రమాలకు అనుమతి ఇచ్చేవారు. అయితే కొందరు ప్రైవేటు ఈవెంట్ నిర్వాహకులు డిసెంబర్ 31న రాత్రి మద్యం పార్టీతో పాటు, డిజె, ఆట పాటలకు అనుమతి తీసుకుని అర్ధరాత్రివరకు చిందులేశారు. జిహెచ్ఎంసి కార్యాలయం నుంచే రాకపోకలు సాగించి రాత్రి వరకు ప్రజలను ముప్పు తిప్పలు పెట్టించిన ఈ పార్టీతో స్థానికులు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. రూ.7వేలకు స్టేడియం అద్దె ఆన్‌లైన్‌లో చెల్లించి పోలీసులు, ఎక్సైజ్ అధికారులను మచ్చిక చేసుకుని అనుమతులు తీసుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్నా అధికారులు ఏమి పట్టించుకోకుండా రాత్రి వరకు భారీ శబ్దాలతో వేడుకలు చేశారు. ఉదయం వాకింగ్ కోసం వచ్చే మహిళలు, వృద్ధులు, యువకులు స్టేడియానికి వచ్చిచూడగా మద్యంబాటిళ్లు దర్శనం ఇచ్చాయి.

**చెత్తాచెదారం, మద్యం బాటిళ్లతో నిండిన స్టేడియం**

ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో ప్రైవేటు ఈవెంట్ కారణంగా మొత్తం తినుబండరాలు, చెత్తాచెదారం, మద్యం బాటిళ్లతో నిండిపోయింది. బుధవారం సాయంత్రం వరకు చెత్తా చెదారం తొలగించేందుకు ప్రయత్నిస్తున్నా ఇంకా తంటాలు పడుతూనే ఉన్నారు. కేవలం పదివేల లోపు అద్దె చెల్లించి ప్రజల నుంచి రూ.వేలు దండుకున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. స్టేడియం అద్దెకు ఇచ్చే సమయంలోనే బాత్‌రూమ్ వసతి, సిసికెమెరాలు, తినుబండరాలు పరిస్థితి తదితర వసతులు పరిశీలించాల్సిన అధికారులు ఇవి ఏమి పట్టించుకోకుండా అనుమతులు ఇచ్చినట్లు ఫిర్యాదులు ఉన్నాయి.

స్టేడియంలో ఎక్కడ పడితే అక్కడ మూత్ర విసర్జన చేయడం, బాత్‌రూమ్‌లు వాడక పోవడంతో దుర్వాసనలు వస్తున్నాయని పలువురు వాకర్స్ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు.

**ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు : వాకర్స్ ప్రతినిధులు**

ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో మద్యం పార్టీకి అనుమతి ఇవ్వవద్దని ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని వాకర్స్ అసోసియేషన్ నేత బొమ్మగోని దాస్‌గౌడ్, అధ్యక్షుడు దాసరి రఘురాములు, ఎం.మోహన్‌రెడ్డి, జాజుల నగేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసాచారిలు ఆరోపించారు. డిప్యూటి కమిషనర్‌తోపాటు, పోలీసు అధికారులకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేశామని, అయినప్పటికి ప్రజల ఫిర్యాదులు పట్టించుకోలేదని, స్టేడియంలో దుర్వాసన వస్తుందని, ఇంకా చెత్తా చెదారం తొలగించలేదని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి స్టేడియంలో మరోసారి అసాంఘిక కార్యకలాలకు ఇవ్వవద్దని పేర్కొన్నారు.



ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో కుప్పలు తెప్పలుగా పడి ఉన్న ఖాళీ మద్యం బాటిళ్ల దృశ్యం

## రామామృతాన్ని బ్రోలిన అభినేత్రి కళాకారులు

**రవీంద్రభారతి, జనవరి 1 ప్రభాతవార్త :** 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ప్రతిష్టాత్మక జాతీయ కళావేదిక రవీంద్ర భారతి ప్రధాన మందిరంలో అభినేత్రి ఆర్ట్స్ అకాడమీ రెండుదశాబ్దాలు పూర్తిచేసుకున్న సందర్భంగా సంస్థకు చెందిన 150మంది కళాకారులతో జరిగిన రామామృతం నృత్యరూపకం ఆహుతులను ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసి మంత్రముగ్ధులను కావించింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, ప్రఖ్యాత నాట్యగురువు ప్రమోద్ రెడ్డి గత 20ఏళ్లు సంస్థ ప్రదర్శించిన బాలగోపాల చరితం, రుక్మిణీకళ్యాణం, కృష్ణత్వం, గోవింద భజే, శివోహం, తెలంగాణ పుణ్యక్షేత్రాలు, మైత్రీంభజతేలతో అనేక ఆధ్యాత్మిక అంశాల ఇతివృత్తంతోపాటు ఎన్నో శాస్త్రీయ నృత్యప్రదర్శనలు, రూపకాలు, నాట్యప్రవాహ, ప్రణాం గురువుల వారసత్వాన్ని గౌరవిస్తున్నట్లు, 500లకుపైగా ప్రదర్శించడం జరిగిందన్నారు.నృత్యానికి అతీతంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంతోపాటు ఎన్నో విధాల ఆదుకోవడం జరుగుతుందని విశదీకరించారు.

ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన ప్రముఖులు లక్ష్మీదేవి, ఆశ్రిత, శర్మరాజు, ప్రదీప్ తదితరులు నేటి ప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను అభినందించారు.



రామామృతం నృత్యప్రదర్శనలో పాల్గొన్న కళాకారులు



సిఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## సిఎంకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**అత్తాపూర్, జనవరి 1, ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా సిఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిదంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

## కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన తలసాని

**కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త**



కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న తలసాని శ్రీనివాస్‌యదవ్

మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్ లో కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 22 కేసులు నమోదు

**అత్తపూర్, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31న 22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌గౌడ్ తెలిపారు. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించినట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారిని త్వరలో న్యాయస్థానంలో హాజరు హాజరుపరచనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.



నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన బిర్లామందిర్, పెద్దమ్మ దేవాలయం

## ముగిసిన 'బుక్ ఫెయిర్'

**సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త:** గత నెల 19వ తేదీ నుంచి 29 వరకు దాసరథి కృష్ణమాచార్య ప్రాంగణంలో నిర్వహించిన 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ విజయవంతంగా కొనసాగిందని హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటి తెలిపింది. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటి అధ్యక్షుడు డా.యాకూబ్ మాట్లాడుతూ తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి ఈ బుక్‌ఫెయిర్‌ను ప్రారంభించారని, గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ, రాష్ట్ర మంత్రులు, సలహాదారులు, అధికారులు, కవులు, కళాకారులు పుస్తక ప్రేమికులు పాల్గొన్నారని, అలాగే ముగింపు కార్యక్రమంలో జస్టిస్ రాధారాణి ముఖ్యఅతిధిగా పాల్గొనడం జరిగిందని వివరించారు. 11 రోజుల పాటు జరిగిన ఈ ఫెయిర్‌లో 13 లక్షల మంది వరకు విచ్చేశారని, ప్రజాదరణ పొందిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సొసైటి ప్రతినిధులు ఆర్.శ్రీనివాస్, కె.బాల్‌రెడ్డి, శోభన్‌బాబు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎసిప ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావుతో బిహార్ టీం

## హెచ్‌సిఏ ప్రెసిడెంట్‌ను కలిసిన బీహార్ క్రికెట్ టీం

### యువ క్రికెటర్ వైభవ్‌ను సన్మానించిన జగన్మోహన్‌రావు


**హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:** ఐపీఎల్ నిరుడు వేలంలో రూ.కోటి 10 లక్షలకు అమ్ముడై సంచలనం సృష్టించిన 13 ఏళ్ల బిహార్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగనమోహన్ రావు సత్కరించారు. ఉప్పల్ స్టేడియంలోని తన కార్యాలయంలో జగన్‌మోహన్ రావును బిహార్ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది. హైదరాబాద్‌లో జరుగుతున్న విజయ్ హజారే ట్రోఫీలో అదరగొడుతున్న వైభవ్ వచ్చే ఐపీఎల్‌లో సత్తా చాటాలని ఆయన ఆకాంక్షించారు. హైదరాబాద్ వర్ధమాన క్రికెటర్లు వైభవ్‌ను ఆదర్శంగా తీసుకుని పాఠశాల స్థాయి నుంచే రాణిస్తే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. వైభవ్‌తో పాటు జగన్‌మోహన్ రావును కలిసిన బిహార్ టీమ్ కెప్టెన్ షకిబల్ గని, వికెట్‌కీపర్ బిపిన్ సౌరభ్ తదితరులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ సీఈఓ సునిల్, సీఎఫ్‌సీ క్రికెట్ అకాడమీ మెంటర్ కె.భరణి పాల్గొన్నారు.

## హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని 5న భారీ సదస్సు

**సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లక్షలాది మంది బిసి విద్యార్థులు నివసిస్తున్న హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీన ఉస్మానియా యూనివర్సిటిలోని ఆర్ట్స్ కాలేజీ వద్ద భారీ బహిరంగ సభ, రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య తెలిపారు. రాష్ట్రంలో 295 బిసి కాలేజీ హాస్టల్స్, 271 గురుకుల పాఠశాలలు ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని, అవి అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయని అద్దె భవనాల్లో సరైన వసతులు, సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురువుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం కొని ౨ సంవత్సరాలుగా అద్దె భనాలకు వందల కోట్ల రూపాయలు చెల్లిస్తూ వస్తున్నదని, అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించిన ప్రభు త్వం బిసి హాస్టల్స్, గురకులాలకు ఎందుకు నిర్మిం చడం లేదని ప్రశ్నించారు. ఇటీవల తమ సంఘం తరుపున ప్రధాని నరేంద్రమోదీని కళాశాలల విద్యార్థి నాయకులు కలిసి సొంత భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని, దీనికి స్పందించిన ప్రధాని తగినంత బడ్జెట్‌ను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారని, దీంతో నాయకులు అధికారులతో చర్చిండం జరిగిందని, రాష్ట్ర ప్రభు త్వం హాస్టల్స్‌కు స్థలాలు కేటాయిస్తే బడ్జెట్ అంచ నాలు పంపితే 60 నుంచి 80శాతం వరకు గ్రాంట్ గా ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన వివరించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు వందల కోట్ల రూపాయలు బిల్లులు చెల్లిస్తున్నదే కాని 16 లక్షల 75వేల మంది విద్యార్థులు చదువుకుంటుంటే వారికి ఫీజుల రీయంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బిల్లులు చెల్లించకుండా జాప్యం చేస్తున్నదని, ఇందుకు వ్యతిరేకంగా ప్రభుత్వంపై వత్తిడీ తీసుకువచ్చేందుకు విద్యార్థులు ఈ నెల 3న జిల్లా కలెక్టరేట్‌లు, ఆర్‌డిఓలు, ఎంఆర్‌ఓ కార్యాలయాల ముట్టడిస్తారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో బిసి నేతలు నీల వెంకటేష్, నందగోపాల్, నిమ్మల వీరన్న, ఉదయ్, రాందేవ్



మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య



దోమల్‌గూడలోని రామకృష్ణ మఠంలో నిర్వహించిన కల్పతరువు ఉత్సవంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ



ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

## పార్టీలో పనిచేసేవారికే భవిష్యత్తు : ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీలో పనిచేసే నాయకులకు ఎల్లప్పుడు పార్టీ అండగా ఉంటుందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం తుకారాంగేట్‌లోని ఆయన నివాసంలో వందలాది మంది కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ నామినేటెడ్ పదవులు, దేవాలయాల కమిటీల ఏర్పాటులో పార్టీలో పనిచేసే కార్యకర్తలకు మాత్రమే అవకాశం కల్పిస్తామన్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న శ్రీగణపతి దేవాలయం ధర్మకర్తగా అవకాశం కల్పించాలని రెజిమెంటల్ బజార్‌కు చెందిన పర్స ప్రభాకర్‌యాదవ్, అరవింద్‌కు ధర్మకర్తగా అవకాశం ఉంటే చైర్మన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించేందుకు కృషిచేస్తానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను పాల్గొన్నారు.

## ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే తలసాని



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

**అడ్డగుట్ట, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో ప్రతి ఇంట సుఖసంతోషాలు విరిసిల్లాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యే తలసానికి పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేషన్ రాజు, వినోద్, అత్తెల్లి శ్రీనివాస్‌గౌడ్, సురేశ్, గజ్జెల శ్రీనివాస్, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే తలసానికి ఆశీర్వచనం...**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ శ్రీఉజ్జయిని మహాకాళి ఆలయ ఈఓ మనోహర్‌రెడ్డి, పండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిసి కెమెరాలు ప్రారంభం



సిసి కెమరాలను ప్రారంభిస్తున్న జంపన ప్రతాప్, అరుణ్‌యాదవ్

**కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త:** నేరాల అదుపు, శాంతి భద్రతల పరిరక్షణకు, సంఘ విద్రోహ శక్తులను పట్టుకునేందుకు సీసీకెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. బోయిన్‌పల్లికి చెందినకాంగ్రెస్ నేత అరుణ్‌యాదవ్ ఆధ్వర్యంలో 1వ వార్డు చిన్నతోకట్ట, నక్కలబస్తీ, గడీల మైసమ్మ, రేనుక ఎల్లమ్మ ఆలయం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ కంటోన్మెంట్‌లోని 45 ఆలయాలకు అరుణ్‌యాదవ్ సహకారంతో సీసీ కెమరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు ముఖేశ్ యాదవ్, జాజుల క్రాంతి, కొండల్ యాదవ్, బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బాపూజీ నగర్‌లోని శ్రీ దేవి నల్లపోచమ్మ న్యూ సిటీ కాలనీలోని వెంకటేశ్వర ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో జంపన ప్రతాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రేమ్ ముదిరాజ్, అజిత్ కళ్యాణ్, శ్రీకాంత్, నరిసింహ్మా, లక్ష్మణ్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి కృషి : రామక్రిష్ణ




పద్మనాభ కాలనీలో మాట్లాడుతున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ

**కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ అభివృద్ధిలో బిజెపి నాయకులు, కార్యకర్తల పాత్ర కీలకంగా ఉంటుందని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. బుధవారం 6వ వార్డు పద్మనాభ కాలనీ మారుతీ నగర్‌లలో రూ 15 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న కంపౌండ్‌వాల్ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు బిజెపి అధ్యక్షులు అజయ్ గౌడ్, నాయకులు రవిందర్ రెడ్డి నాగభూషణ్, నారాయణ, స్వరూప, భారతీ, రమేశ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిరంజన్‌లు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్

**చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ నూతన సంవత్సరం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.లక్ష్మణ్ సతీమణి ఉమ, బిజెపి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జ్ జి.భరత్‌గౌడ్, కార్పొంరేటర్ ఆర్.చారి, బిజెపి నేతలు ఉపేందర్, ఉదయ్‌కుమార్ భాగవత్, జక్కు శ్రీనివాస్, మంగళ తదితరులు పాల్గొన్నారు.



చిక్కడపల్లి శ్రీవారిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్

# పద ప్రయోగాల్లో దిట్ట శంకర నారాయణ

**చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:** ప్రపంచ సాహిత్యంలో అభివ్యక్తీకరణ ఎనిమిది రకాలుగా వుంటాయి ఆ ఎనిమిది రకాలలో వక్రోక్తి వొకటి కాగా శంకర నారాయణ పదాలతో ప్రయోగాలు చేస్తూ వక్రోక్తి ప్రయోగించటం దిట్ట అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షులు ఆచార్య కొలకలూరి ఇనాక్ కొనియాడారు శ్రీత్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు కళా వేదికపై గానసభ నిర్వహణలో ప్రముఖ హాస్య అవధాని శంకర నారాయణ రచించిన 'ఫన్ చామృతం' సంపుటి ఆవిష్కరణ సభ గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ పాల్గొని సంపుటిని ఆవిష్కరించి మాట్లాడారు. తెలుగు పదాలను విరిచి పలు అర్ధాలను తీసి హాస్యం అధిక్షేపం చమత్కారం వంటి వక్రోక్తులను సృష్టించ గల నేర్పు శంకరనారాయణ అన్నారు గతం లో జరుక్ శాస్త్రి ఇలాంటి ప్రయోగాలు చేశారని, తదుపరి కాలం లో శంకరనారాయణ మాత్రమే వున్నారని వివ రించారు సంపుటిలోని 12వేలపై చిలుకు వున్న పదాలు అన్నీ ఫన్ పుట్టిస్తాయి అన్నారు పాటల రచయిత రామారావ్ విశ్వేశ్వర రావు మాట్లాడుతూ తెలుగు భాషపై పట్టువుంటేనే పదాల ప్రయోగం లో ఫన్ పుట్టించగలరు అని చెప్పారు.



'ఫన్ చామృతం' సంపుటిని ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్, జనార్ధనమూర్తి తదితరులు

అధ్యక్షత వహించిన గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ శంకర నారాయణ రచనా వ్యాసంగంకు స్వర్ణోత్సవమని, అయన సహిత్య వ్యాసంగం ఆరంభించి ఏభై ఏళ్లు పూర్తి అని చెప్పారు ఇరవై ఏళ్ల నుంచి గాన సభ పాలక మండలి సభ్యుడుగా ఆయన సహకారం విస్మరించాలేమని పేర్కొన్నారు. రచయిత శంకర నారాయణ మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావంతో అగ్ని సంగీతం కావ్యంతో తన రచనా ప్రయాణం ప్రారంభించి ప్రముఖ దిన పత్రికలో పాన్‌పరగ్, ఫన్ పరాగ్ శీర్షికలతోరాసిన సెటైర్‌లు నాటి రాజకీయ ఇతర ప్రముఖులను ఆకరించాయన్నారు. ఎనిమిది దేశాల్లో హాస్యావధనం చేశానని అన్నారు. సంపుటి వెలుగు లోకి వచ్చేందుకు పాటల రచయిత విశ్వేశ్వరరావు సహకరించారని తెలిపారు. వేదికపై రచయిత్రి ఆత్మీయ నిర్మల శంకర నారాయణను అభినందించారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద స్థూపానికి నివాళులర్పిస్తున్న సైనికులు

## ఘనంగా బీమా కోరేగామ్ శౌర్య విజయ్ దినోత్సవం

**సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త:** బీమా కోరేగామ్ శౌర్య విజయ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో బుధవారం అనేక మంది సైని కులు నగరంలో కవాత్ నిర్వహించారు. ఈ కవాత్ సచివాలయం వెనుక ఉన్న స్ఫూర్తి భవన్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమై ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, సైనిక్‌దళ్ జాతీయ ఉపాధ్యక్షుడు శ్యాం మనోహర్, రాష్ట్ర అధ్య క్షుడు మాల రవీందర్, అఖిల భారత ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాజువస్తాద్ తదితరులు పాల్గొని మహార్ సైనికుల స్థూపంకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాజీరావు పిష్వా బ్రాహ్మణ పాలనకు వ్యతిరేకంగా 1818 జనవరి 1వ తేదీన పిష్వా బ్రాహ్మణ సేనికులకు, మహార్ సైనికుల మధ్య యుద్ధం జరిగిందని, ఆ యుద్ధంలో పిష్వా సైనికులు 28 వేల మంది పాల్గొనగా మహార్ సైనికులు 500 మంది పాల్గొని వారిని ఒడించి విజయం సాధించడం జరిగిందన్నారు. ఆ రోజు నుంచి ప్రతి ఏడాది జనవరి 1వ తేదీన విజయ్ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతున్నదని చెప్పారు.

## నూతన సంవత్సర సంబరాలు

**బేగంబజార్, జనవరి 1 ప్రభాతవార్త:** గురువారం అర్ధరాత్రి పన్నెండు గంటలకు 2024 సంవత్సరానికి వీడ్కోలు పలికి 2025 సంవత్సరానికి ప్రజలు పెద్ద ఎత్తున్న సంబరాలు చేసుకుని స్వాగతం పలికారు. దీనికి తోడు బస్తీలలోని యువజన సంఘాల ఆధ్వర్యంలో వేదికల వద్ద సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకుని కేక్‌లను కట్ చేసి నూతన స ంవత్సర శుభాకాంక్షలు తెలుసుకున్నారు. కాగా అయ్యప్పస్వాములుపడి పూజలు చేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. పురానాపూల్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, గోషామహల్, కోఠి, అబిడ్స్, సుల్తాన్‌బజార్, బడిచౌడి, అబిడ్స్, నాంపల్లి తదితర ప్రాంతాలలో అర్ధరాత్రి వేళ్లల్లో వాహనాలపై ప్రయాణిస్తు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మద్యం అమ్మకాలకు కేక్‌లకు సందడి మారింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటుచేశారు. అఫ్జల్‌గంజ్, బేగంబజార్, షాహినాయత్‌గంజ్, అబిడ్స్, మంగళ్‌హాట్, సుల్తాన్‌బజార్ తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీసులు పికెట్లు ఏర్పాట్లు చేశారు. పలు వాహనాలను తనిఖీ చేసి సోదాలు చేశారు. ట్రిబుల్ రైడింగ్ వెళ్లిన వారిని అదుపులోకి తీసుకుని చాలన్లు వేశారు. తమ నివాసాల ముందు మహిళలు రంగురంగుల ముగ్గులను వేయడంతోపాటు నూతన సంవత్సరం ముగ్గులనువేశారు.

### ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : శంకర్‌యాదవ్

**బేగంబజార్, జనవరి 1ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో ప్రజలు సంతోషంగా ఉండాలని గ్రేటర్ హైదరాబాద్ మహా నగర పాలకసంస్థ బిజెపి ఫ్లోర్‌లీడర్ గొంటి శంకర్‌యాదవ్ అన్నారు. బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

## చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మీ మందిరంలో ప్రత్యేక పూజలు

**చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భంగా చార్మినార్ శ్రీభాగ్యలక్ష్మీ మందిరంలో బుధవారం వేలాది మంది భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీభాగ్యలక్ష్మీ అమ్మ వారిని అందంగా అలంకరించారు. చార్మినార్, గుల్జారాహౌస్, చార్‌కమాన్, లాల్‌దర్వాజ, ఛత్రినాక, పురానాపూల్, ఆనంద్‌గల్లీ, మీరాలం మండి, మొగల్‌పుర, అత్తాపూర్, దూద్‌బౌలితో పాటు పలు ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు జరిపారు. మందిరంలో భక్తులు అమ్మ వారి దర్శనం కోసం క్యూలో నిలబడ్డారు. చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జి కె.వెంకటేష్ తోపాటు పలువురు అమ్మవారికి పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 2వ తేదీ గురువారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు చందూలాల్ బారాదరి సబ్ స్టేషన్ పరిధిలోని బారాదరి, బిలాల్‌నగర్, మోచికాలనీ, బటన్ దాల్‌మిల్ అలీబాగ్, ఐటిఐ కాలనీ, గుల్షన్ నగర్, జూపార్క్, రంనాస్‌పుర, ఖాజా ఫంక్షన్ హాల్, గాజిబండ, మమమతా నర్సింగ్ హోమ్, యాహా పాషా దర్గా ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 1 ప్రభాతవార్త :** ట్రంపెట్ ఎవాంజలికల్ గాస్పెల్ వర్షిప్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో దేవినగర్‌లో బుధవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. జాతీయ క్రైస్తవ నాయకుడు జెరుసలేం మత్తయ్య కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. పాస్టర్ కె.బాల కిష్టయ్య, పాస్టర్ బాలరాజ్, పాస్టర్ పి.శ్యాముల్ దివాకర్‌లు క్రీస్తు సందేశాన్ని వినిపించారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జంట నగరాల చర్చీస్ కన్వీనర్ బ్రదర్ బుర్రగళ్ల ఆనందం, దేవినగర్ అధ్యక్షుడు పి.విఘ్నేష్, రాహుల్, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జాతీయ క్రైస్తవ నాయకులు

## భక్తిశ్రద్దలతో అయ్యప్పస్వామి మహాపడి పూజ

**బేగంబజార్, జనవరి 1 ప్రభాతవార్త:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు దేవాలయాలు, అయ్యప్పస్వామి ఆశ్రమంల్లో మహాపడి పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు. పురానాపూల్ స్వామివివేకనందనగర్ కనకదుర్గ దేవాలయం నుంచి స్వామి పల్లకి సేవా ఊరేగింపుగా బ్యాండ్ మేళాల మధ్య తీసుకువచ్చారు. భవానీనగర్‌లోని బద్రిగురుస్వామి ఆద్వర్యంలో తెల్లవారు జామున గణపతిహోమం పూజలను గడ్డంలక్ష్మన్ గురుస్వామి, సంతోష్‌పంతులు నిర్వహించారు. అనంతరం మహాపడి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. అనంతరం అయ ్యప్ప స్వామి అభిషేకం, మహా పడి పూజలను చేశారు. అయ్యప్పస్వామి ప్రత్యేక భజన గీతాలను పెంజర్ల శ్యామ్ గురుస్వామి, ఎల్లయ్య గురుస్వామి, యాదగిరి గురుస్వామి, పోచయ్య గురు స్వామిలతోపాటు బి.లక్ష్మన్, రాజు, యాదగిరిలు ఆలపించారు. పూజ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు. తెలంగాణ మహాత్మా జ్యోతి రావు పూలే యువమంచ్ అధ్యక్షులు కె.ఎం.గురుచరణ్, కనకదుర్గమ్మ దేవాలయం కమిటి అధ్యక్షులు పోల్లే నాగేష్, మాదిగ హక్కుల దండోర జాతీయ అధ్యక్షులు దండుసురేందర్‌మాదిగ, మాగి ప్రభాకర్, పి.మహేందర్‌లు పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేశారు. బద్రి గురుస్వామి అయ్యప్పస్వాములకు వినాయకప్రతిమను అందచేశారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బేగంబజార్, జనవరి 1 ప్రభాతవార్త:** రంగమహల్ 11కెవి విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎడిఇ వెంకటేశ్వర్లు తెలిపారు. రంగమహల్, మెడికల్ కళాశాల, ఆర్‌టిసి కాంప్లెక్స్, అధిత్య ఆసుపత్రి లైన్ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. ట్రూప్‌బజార్ 11కెవి విద్యుత్ ఫీడర్, సిబిఐ 11 కెవి ఫీడర్ల మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం మధ్యాహ్నం 3గంటలనుంచి సాయంత్రం 5గంటల వరకు గుజరాతీగల్లీ, సిబిఐ, రామకృష్ణ థియేటర్, అప్పాబజార్, నోబల్‌ప్లాజా, విజయ్‌మార్కెట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. కాగా నింబోల్లి అడ్డా 11కెవి విద్యుత్ సరఫరా ఫీడర్ మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నింబోల్లి అడ్డా, తుర్కిజైల్, పేపర్ మిల్లు తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపి వేయడం జరుగుతుందన్నారు.

## రీబిల్డ్ బకీ పోస్టల్ స్టాంపు విడుదల



పోస్టల్ స్టాంపును మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త :** పాతబస్తీ మీరాలం మండిలోని హుస్సేన్ నవాబ్ ఇనాయత్ జంగ్ దేవిడిలో ఆల్ బకీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రీబిల్డ్ బకీ ప్రత్యేక పోస్టల్ స్టాంపును రాష్ట్ర మైనార్టీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ ఆవిష్కరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశానుసారం కేంద్రమంత్రి జ్యోతిరాధిత్య ఎం.సింధియా రీబిల్డ్ బకీ స్థాంపును ప్రవేశ పెట్టారని మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఇలాయస్ రజ్వీ, డాక్టర్ ఇఫ్తేకార్ బాదర్, డాక్టర్ నక్వీ, సయ్యద్ అలీ, హుస్సేన్ జహాదితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ముగిసిన అన్నదాన కార్యక్రమాలు

**యూసుఫ్‌గూడ, జనవరి 1, ప్రభాతవార్త :** అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం చేయడంతోపాటు మండల పూజ మహోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవస్థానం అధ్య క్షులు జి.లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. బుధవారం బోరబండ ఎస్ఆర్ఆర్‌పురం సైట్ 2లోని హరిహర పుత్ర అయ్యప్పస్వామి దేవస్థానం 16వ వార్షికోత్స వం మండల పూజ మహోత్సవం ముగింపు వేడుకల్లో పాల్గొన్నారు. నేటితో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాలు ముగియడం జరిగిందని అయ్యప్పస్వాములు శబరిమల యాత్రకు వెళ్ళేందుకు సహకారాలు అందించామని తెలిపారు. లక్ష్మణ్ గౌడ్ గురుస్వామిని ఆలయ కమిటి ఘనంగా సన్మానించింది.

## రెండు ఆటోలు ఢీ.. పారిశుధ్య కార్మికురాలి మృతి పలువురికి గాయాలు

**చార్మినార్, జనవరి 1 ప్రభాతవార్త :** రెండు ఆటోలు ఢీ కొట్టిన సంఘటనలో జిహెచ్ఎంసిలో అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న ఓ పారిశుద్ధ్య కార్మికురాలు మృతి చెందిన సంఘటన బుధవారం శాలిబండ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటలో పలువురికి గాయాలు అయ్యాయి. శాలిబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.రవి కుమార్ కథనం ప్రకారం...... పాతబస్తీ రవీంద్ర నాయక్ కాలనీకి చెందిన జమునా భాయి (45) జిహెచ్ఎంసిలో అవుట్ సోర్సింగ్‌లో పారిశుద్ధ్య పనులు కార్మికురాలిగా పని చేస్తున్నది. కాగా బుధవారం ఉదయం 5.40 గంటల సమయంలో ఎనిమిది మంది పారిశుద్ధ్య పనులు చేసే కార్మికులు కలిసి ఆటోలో ఫలక్‌నుమా నుంచి నాంపల్లి వెళుతున్నారు. ఆటో సయ్యద్ సబుత్రా ప్రాంతంలోని షాగౌస్ హోటల్ రహదారి మీదుగా ఆటో శాలిబండ వెళుతున్నది. అదే సమయంలో చార్మినార్ నుంచి వస్తున్న ఆటో ఫలక్‌నుమా వెళుతున్నది. ఎదురెదురుగా వచ్చిన ఈ రెండు ఆటోలు షాగౌస్ హోటల్ రోడ్డు మీద ఢీ కొట్టు కున్నాయి. ఈ సంఘటనలో పలువురు పారిశుద్ధ్య పనుల కార్మికులకు గాయాలు అయ్యాయి. తీవ్ర గాయాలపాలైన జమునా భాయి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతి చెందిన జమునా భాయికి ముగ్గురు పిల్లలు కలరు. ప్రమాదానికి కారుకులైన ఇద్దరు ఆటో డ్రైవర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసును శాలిబండ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మాట్లాడుతున్న డిపి నేత నరిసింగ్‌రావ్

## టిడిపిని బలోపేతం చేస్తాం : నర్సింగ్‌రావు

**కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీని మరింత పటిష్టం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు చురుకుగా పనిచేస్తున్నారని ఆ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ మెంబర్ జనగాం నరిసింగ్‌రావ్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో 2200 టీడిపి సభ్యత్వ నమోదు జరిగినందుకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం సికింద్రాబాద్ జెబిఎస్ చౌరస్తాలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. కంటోన్మెంట్‌లో టీడిపి పూర్వ వైభవాన్ని తెచ్చేందుకు కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో టీడిపి నాయకులు కె.ప్రతాప్, అశోక్ యాదవ్, మధుసూదన్, అనురాధ, గోపి పాల్గొన్నారు.

### ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : కొంతం దీపిక

**కంటోన్మెంట్, జనవరి 1 ప్రభాతవార్త:**

ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని వేడుకున్నట్లు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. నూతన సంవతసరాన్ని పురస్కరించుకొని మంగళవారం అర్ధరాత్రి రెజిమెంటల్ బజార్ లోని జూలమ్మ దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని పూజలు నిర్వహించారు.

## శ్రీవారి ఆలయానికి భక్తుల తాకిడి

**చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి వారిని 2025 నూతన సంవత్సరంను పురస్కరించుకుని సోమవారం పెద్దసంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం దృష్ట్యా ఆలయం అధికారులు పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ కె.రామాంజనేయులు వివరించారు. ఉదయం నుంచే పెద్దసంఖ్యలో భక్తులు క్యూలైన్‌లో ఉంటూ దర్శనం కోసం వేచి ఉండడం కనిపించింది. గజగజవణికే చలిని కూడా లెక్కచేయకుండా భక్తులు లైన్‌లో ఉంటూ దర్శనం చేసుకోవడం కనిపించిందది. కాగా ఆలయాన్ని విద్యుత్తుదీపాలను పెద్దఎత్తున అలంకరణలు చేశారు.

## నూతన సంవత్సర కార్యక్రమాల పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స కార్యదర్శి దామోదర ప్రసాద్ తదితరులు

**చిక్కడపల్లి, జనవరి 1 ప్రభాతవార్త:** దశాబ్దాలుగా తెలుగు సినిమా వెలుగులను, ఔన్నత్యాన్ని తెలిపేలా దేశ విదేశాల్లో విశిష్ట కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఫిలిం ఎనలిటికల్ అసోసియేషన్(ఫాస్), అంతర్జాతీయ తెలుగు మూవీ అసోసియేషన్ (ఇట్మా) నూతన సంవత్సర కార్యక్రమాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఫిలింఛాంబర్లో జరిగిన కార్యక్రమం లో తెలుగు ఫిలిం నిర్మాతల మండలి అధ్యక్షులు, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి దామోదర ప్రసాద్ ఆవిష్కరించారు. దేశ విదేశాల్లో, నిర్వహిస్తున్న ఫిలిం ఎనలిటికల్ అపరిషియేషన్(ఫాస్), అంతర్జాతీయ తెలుగు మూవీ అసోసియేషన్(ఇట్మా) సినీ సంస్థలు నిర్వహించే కార్యక్రమాలను వెలుగులోకి తీసుకు రావడం అభినందనీయమని వక్తలు కీర్తించారు. ఈ కార్యక్రమంలో ఆయా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు, సంస్కృతిరత్న ధర్మారావు, నిర్మాతల మండలి కోశాధి కారి, శత చిత్ర నిర్మాత తుమ్మలపల్లి రామసత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి భవన్‌లో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

**సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త:** కార్మిక సంఘాలన్ని ఐకమత్యంతో భవిష్యత్తు పోరాటాలు నిర్వహించి ప్రభుత్వాల మెడలు వంచి కార్మికుల హక్కులను సాధించుకుందామని ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.యూసఫ్, ఎస్.బాల్‌రాజ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహా, ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల, కార్యదర్శి జి.వెంకటేష్, టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సూర్యం పిలుపునిచ్చారు. బుధవారం ఎఐటియుసి భవన్‌లో నూతన సంవత్సరం -2025 డైరీని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక వైపు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్చివేసి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా 4 కోడ్‌లను తీసుకువచ్చి కార్మిలకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. కార్మికుల హక్కులు, కార్మిక చట్టాలు అమలు, తదితర డిమాండ్ల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. సమావేశంలో ఎఐటియుసి నేతలు ఉజ్జిని రత్నాకర్‌రావు, ప్రేమ్‌పావని, బి.వెంకటేశం పాల్గొన్నారు.



ఎఐటియుసి నూతన ఢైరీని ఆవిష్కరిస్తున్న కార్మిక నేతలు

## పత్యేక పూజలో పాల్గొన్న ఎంపి ఆర్.కృష్ణయ్య

**సికింద్రాబాద్, జనవరి 1 ప్రభాతవార్త :** నూతన సంవత్సరం సందర్భం గా సీతాఫల్‌మండి సీతారాంనగర్ రామాలయం స్ట్రీట్‌లో బిజెవైఎం డివిజన్ ఉపాధ్యక్షుడు అరవింద్ చందుపట్ల నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియాంక ఇతర నేతలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం కేలండర్ ఆవిష్కరణ

**యూసుఫ్‌గూడ, జనవరి 1, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని శాలెమ్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వ హించారు. ఈ సందర్భంగా చర్చిలో జరిగిన కార్యక్రమంలో కన్‌జ్యూమర్ రైట్స్ ప్రొటక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి రవిశేఖర్‌రెడ్డి పాల్గొని చర్చి నిర్వాహకులు రూపొందించిన శాంతి ఆరాధన కాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ప్రేమ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో చర్చి ప్రతినిధులు పాస్టర్ రివరెండ్ సురేష్ బాబు, రివరెండ్ వినోద్ కుమార్, బ్రదర్ అశోక్, బ్రదర్ మాచర్ల పీటర్‌పాల్, బ్లెస్సీ, సరోనిక, మేరీ, వినోద్‌కుమార్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బుడగజంగం బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి

### ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హజ్రి

**మెహిదీపట్నం, జనవరి 1, ప్రభాతవార్త :** గుడిమల్కాపూర్ డివిజన్ బుడగ జంగం బస్తీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉస్మాన్ బిన్ మహమ్మద్ అల్ హాజ్రీ తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నేత శ్రీనివాస్ రావు, ఖైరతాబాద్ వైస్ ప్రెసిడెంట్, యూత్ లీడర్ అబ్దుల్లా, జి.ఎస్.సంతోష్ గౌడ్‌లతో కలిసి బుడగజంగం బస్తీలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు డ్రైనేజీ, సిసిరోడ్లు, వీధిదీపాలతో పాటు బస్తి మొత్తానికి తాగునీటి నల్లా కనెక్షన్ ఒకటి మాత్రమే ఉందని దీంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని నేతల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఉస్మాన్ బిన్ మహ్మద్ అల్ హజ్రీ మాట్లాడుతూ... తమ దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

